

# మనం


చిత్తూరు | తిరుపతి

శుక్రవారం 4, ఏప్రిల్ 2025

4 పేజీలు





### ఎమ్మెల్యే పులివర్తి నాని అనే నేను..

## మీ అభివృద్ధికి శాశ్వత చిరునామాగా నిలుస్తా!

**టీచర్లు అందించిన సహకారం ఎన్నటికీ మరువలేను -ఎమ్మెల్యే పులివర్తి నాని**

**ఉపాధి సంక్షేమాలతో ప్రగతిని సాధిస్తున్న పల్లె సీమలు**

**రైతు సంక్షేమానికి సబ్సిడీ వ్యవసాయ పనిముట్లు పంపిణీ**

**ఏనుగుల దాడులతో పంట నష్ట బాధితులను ఆదుకున్న కూటమి ప్రభుత్వం**



చిన్నగొట్టిగల్లు ఏప్రిల్ 3 మనం న్యూస్ :మీ ఆశీస్సులతో ఎమ్మెల్యేగా గెలిచిన నేను, మీ అభివృద్ధికి శాశ్వత చిరునామాగా నిలుస్తానని ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రకటన చేశారు. గురువారం ఎమ్మెల్యే పులివర్తి నాని ఆధ్వర్యాన చిన్నగొట్టిగల్లు మండలంలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.ఉపాధి హామీ నిధులుతో మంజూరైన 83పశువుల నీటి తొట్టెలకు మొదటగా రంగన్న గారి గడ్డలో ఎమ్మెల్యే పులివర్తి నాని భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.బొల్లినేని వారి పల్లి,లంకిపల్లివారిపల్లి కి సిమెంట్ రోడ్డు నిర్మాణాలను ప్రారంభించారు.ఉపాధి హామీ పథకం తో ప్రారంభించిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధితో పల్లెసిమలు నిండు కుండలా జీవచ్చం తో కళ కళలాడుతున్నాయి.అనంతరం మాజీ జెడ్పిటిసి శోభ మోహన్ రెడ్డి అన్న గారైన టీచర్ సంద్ర రెడ్డప్ప పదవీరమణ పొందుతున్న సందర్బంగా ఏర్పాటు చేసిన సన్మాన సభకు ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యే పులివర్తి నాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఎమ్మెల్యే గా గెలవడానికి ఉపాధ్యాయులు అందించిన సహాయ సహకారాలు ఎన్నటికీ మరిచిపోలేనంటూ ఉపాధ్యాయులు అందరికీ రుణపడి ఉంటానని వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఉపాధ్యాయులకు ఏ అవసరం వచ్చినా తాను సంపూర్ణ మద్దతును ఇస్తానన్నారు.రిటైర్డ్ టీచర్ గా ఉన్న సంద్ర రెడ్డప్ప ఇక నుంచి ప్రత్యక్ష రాజకీయ సేవలు తన కోసం అందించాలని ఎమ్మెల్యే చమత్కరించారు.రైతు సంక్షేమమే ప్రభుత్వ ద్యేయమని ఎమ్మెల్యే పులివర్తి నాని పేర్కొంటూ,వ్యవసాయ అధికారి ధనలక్ష్మి ఆధ్వర్యంలో రైతులకు సబ్సిడీ వ్యవసాయ పనిముట్లును పంపిణీ చేశారు.ఏనుగుల దాడులతో రైతులు ఎంతగానో పంట నష్టాలను చవిచూశారన్నారు. చిన్నగొట్టిగల్లు, ఎర్ర వారి పాలెం, చంద్రగిరి మండలాల ఏనుగు రైతు బాధితులకు 10లక్షల,24వేలు194 రూపాయలను నష్ట పరిహారంగా అందించారు . రైతులు ఎమ్మెల్యే పులివర్తి నానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జనార్దన్ రాజు,ఎంపీడీఓ గిడ్డయ్య ఆర్డబ్ల్యూఎస్ డి ఈ శ్రీనివాసులు రెడ్డి, ఐసిడిఎస్ సూపెర్వైజర్ సుహాసిని, హెచ్ ఓ శివకుమారి మండల అధ్యక్షుడు బెల్లంకొండ మురళి, జనసేన మండల అధ్యక్షుడు జస్వంత్,మండల మహిళా అధ్యక్షురాలు

## ఖాళీ స్థలాల్లో చెత్త వేస్తే జరిమానాలు విధించండి.

**కమిషనర్ ఎన్.మౌర్య**





నగరంలోని ఖాళీ స్థలాలలో చెత్త వేసినా, శుభ్రంగా ఉంచుకోకపోయినా జరిమానాలు విధించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం 14, 17 వార్డుల్లో పారిశుద్ధ్య పనులను హెల్త్, ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులతో కలసి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని పలు ప్రాంతాల్లోని ఖాళీ స్థలాలు చెత్త తో నిండి ఉన్నాయన్నారు. దీని వలన ప్రక్కన ఇండ్ల వాళ్ళు ఇబ్బంది పడడమే కాకుండా అపరిశుభ్రంగా తయారు అవుతోందని అన్నారు. కావున ఆ స్థలం వారిని గుర్తించి జరిమానాలు విధించి శుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. మురుగునీటి కాలువలు లేని ప్రాంతాల్లో కాలువల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. తడి, పొడి చెత్త వేర్వేరు ఇస్తే కలిగే లాభాలను పద్మావతి పార్కులో ప్రజలకు వివరించారు. స్వచ్ఛ సర్వేక్షన్ లో తిరుపతి ని మొదటి స్థానంలో ఉంచేలా అందరూ సహకరించాలని ప్రజలను కోరారు. ప్రతి వీధిలోకి చెత్త వాహనం ఒక నిర్దిష్ట సమయంలో వెళ్లేలా రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని హెల్త్ ఆఫీసర్ ను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, డి.ఈ. మహేష్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఏసిపి బాలాజి, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు ఉన్నారు.

**టి.డి.ఆర్. బాండ్ల జారీకి నేడు స్పెషల్ డ్రైవ్**

టీడీఆర్ బాండ్ల జారీ కోసం మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని కమిషనర్ ఎన్.మౌర్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మాణంలో భాగంగా స్థలాలు కోల్పోయిన వారికి టీడీఆర్ బాండ్లను త్వరితగతిన జారీ చేసేలా ప్రణాళిక రూపొందించామని తెలిపారు. ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి కార్యాలయంలో స్పెషల్ డ్రైవ్ లో నిర్వహిస్తారని తెలిపారు. ఈ డ్రైవ్ నందు టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ విద్యుల్లత, అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాసులు పాల్గొని, టీడీఆర్ బాండ్ల కోసం ఆన్ లైన్ లో దరఖాస్తు చేయించడం, ఇతర సమస్యలు పరిష్కరించడం వంటివి చేస్తారని తెలిపారు. ముఖ్యంగా వాలిడేషన్ చేయించుకునే వారు ఆధార్ కార్డు, పాన్ కార్డు, పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకురావాలని తెలిపారు, ఆన్లైన్ ఎండార్స్మెంట్ ఇచ్చిన వారు, షార్ట్ ఫాల్ ఇచ్చిన వారు రావాలని తెలిపారు. టీడీఆర్ బాండ్లు పొందాల్సిన వారు స్పెషల్ డ్రైవ్ కు తగిన డాక్యుమెంట్లతో హాజరుకావాలని కమిషనర్ ఆ ప్రకటనలో తెలిపారు.

**తాతయ్యగుంట గంగజాతర ఏర్పాట్లు చక్కగా చేద్దాం.**

తిరుపతి తాతయ్యగుంట గంగజాతరలో భక్తులకు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో కల్పించాల్సిన వసతులను చక్కగా చేయాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ జాతరలో నగరపాలక సంస్థ చేయాల్సిన ఏర్పాట్లపై శుక్రవారం నగరపాలక కార్యాలయంలో అన్ని విభాగాల అధికారులతో కమిషనర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గంగజాతరకు వచ్చే భక్తులకు త్రాగునీరు అందించాలని, ఆలయ ప్రదేశాల్లో పడ్డ చెత్త ఎప్పటికప్పుడు తొలగించి, బ్లీచింగ్ చల్లి పరిశుభ్రంగా ఉంచాలని హెల్త్ ఆఫీసర్ ను ఆదేశించారు. చెత్త ఎక్కడపడితే అక్కడ వేయనివ్వకుండా చెత్త కుండీలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఆలయ పరిసర ప్రాంతాల్లోని మార్గాల్లో వీధి దీపాలు వెలిగేలా చూసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ వారితో సమన్వయం చేసుకుని ప్రథమచికిత్సా కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు చేపట్టాలని ఫైర్ అధికారులను ఆదేశించారు. వాహనాల పార్కింగ్ తదితరాల ఏర్పాట్లు చేయాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. ఆయా విభాగాల అధికారులు సమన్వయం చేసుకోవాలని జాతరలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, డిసిపి మహాపాత్ర, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, ఏసిపి లు బాలాజి, మూర్తి, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, డ.ఈ.లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ కోదండరాముని రథోత్సవం

తిరుపతి(టీటీడి),ఏప్రిల్2,మనం న్యూస్: తిరుపతి శ్రీ కోదండరామస్వామి ఆలయం వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు గురువారం ఉదయం స్వామివారి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.ఉదయం 9.15 గంటలకు శ్రీ సీతాలక్ష్మణ సమేత కోదండరాములవారు రథాన్ని అధిష్టించి నాలుగు మాడ వీధుల్లో విహరించారు. డప్పు వాయిద్యాలు, భజన బృందాలు కోలాటాలు ఆడుతుండగా భక్తులు రథాన్ని లాగారు. అడుగడుగునా భక్తులు కర్పూర నీరాజనాలు అందించారు. రథం నాలుగు మాడ వీధుల్లో ఊరేగి యథాస్థానానికి చేరిన తరువాత ప్రబంధం, వేద శాత్తుమొర నిర్వహించి హారతి ఇచ్చారు. ఆత్మ రథికుడు, శరీరమే రథం, బుద్ధి సారథి, మనస్సు పగ్గం, ఇంద్రియాలే గుర్రాలు, విషయాలే వీధులు. ఈ రీతిలో శరీరాన్ని రథంతో పోల్చడంతో స్థూల శరీరం వేరని, ఆత్మ అందుకు భిన్నమనే ఆత్మానాత్మ వివేకం కలుగుతుంది. రథోత్సవంలో ముఖ్యంగా కలిగే తత్త్వ జ్ఞానమిదే. మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 4 గంటల వరకు అర్చకులు తిరుమంజనం, ఆస్థానం నిర్వహించనున్నారు. రాత్రి 7 నుండి 8.30 గంటల వరకు అశ్వవాహన సేవ వేడుకగా జరగనుంది.వాహనసేవలో తిరుమల పెద్దజీయర్స్వామి, చిన్నజీయర్స్వామి, ఆలయ డెప్యూటీ ఈవో నాగరత్న, ఏఈవో రవి, సూపరింటెండెంట్



మునిశంకర్, టెంపుల్ ఇన్స్పెక్టర్ సురేష్, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.


ఏప్రిల్ 4న చక్రస్నానం శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం 9 నుండి 10.30 గంటల వరకు కపిలతీర్థంలో చక్రస్నానం వైభవంగా జరుగనుంది.



## హంద్రీనీవాకాలువ నీటిని ఫీడర్ ఛానల్ ద్వారా చెరువులకు అనుసంధానం కార్యక్రమం



కుప్పం ఏప్రిల్ 03 మనం న్యూస్: హంద్రీ నీవా కాలువ నీటిని పీడర్ ఛానల్ ద్వారా చెరువులకు అనుసంధానం చేసే ప్రక్రియకు అవసరమైన పనులను మైనర్ ఇరిగేషన్ అధికారులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు..గురువారం కుప్పం హార్టికల్చర్ హబ్ లో హంద్రీనీవా సుజల స్రవంతి పనుల పురోగతిని జిల్లా కలెక్టర్, కడ పిడి వికాస్ మర్మత్ తో కలసి నిర్వహించారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హంద్రీనీవా పనులను ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు, హంద్రీనీవా కాలువ నీటిని ఫీడర్ ఛానల్ ద్వారా చెరువులకు అనుసంధానం చేయడంలో భాగంగా మొదటి విడత లో 55 చెరువులకు అనుసంధానం చేసే ప్రక్రియను సంబంధించి అవసరమైన పనులను మైనర్ ఇరిగేషన్ అధికారులు చేయాలన్నారు. హంద్రీనీవా స్ట్రక్చర్-1 కు సంబంధించి మొత్తం 42 కిలోమీటర్ల లలో 33 కిలోమీటర్ల లైనింగ్ లో 11.950 కిలోమీటర్లు పూర్తయినదని, స్ట్రక్చర్-2 కి సంబంధించి మొత్తం 47.562 కిలోమీటర్ల లలో 37.802 కిలోమీటర్ల లైనింగ్ లో 12.760 కిలోమీటర్లు పూర్తయినదని అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ రాజు,ఈఈ గిరి, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## హెూటల్ ఎం జి ఎం గ్రాండ్‌కి విచ్చేసిన ప్రముఖ సినీ నటి పూజా హెగ్డే

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 03,మనం న్యూస్: శ్రీకాళహస్తిస్వర స్వామి దర్శనార్థం శ్రీకాళహస్తి కి విచ్చేసిన ప్రముఖ సినీ నటి పూజా హెగ్డే శ్రీకాళహస్తి హెూటల్ ఎం జి ఎం గ్రాండ్ కి గురువారం విచ్చేసారు.ఆమెకు డైరెక్టర్ గుడ్లూరు మయూర్, గుడ్లూరు ఐశ్వర్య లు స్వాగతం పలికారు. తదనంతరం డైరెక్టర్ ఐశ్వర్య ను శాలువా కప్పి పూజా హెగ్డే గారిని సన్మానించారు.




## పుల్లయ్య గారి పల్లెలో నడివీధి గంగమ్మకు పట్టు వస్త్రాలు సమర్పణ: పులివర్తి వినీల్

చంద్రగిరి ఏప్రిల్ 2 మనం న్యూస్ : మండల పరిధిలోని పుల్లయ్య గారి పల్లెలో నడివీధి గంగమ్మ అమ్మవారికి స్థానిక శాసనసభ్యులు పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ పట్టు వస్త్రాలు గురువారం సమర్పించారు. ముందుగా గ్రామస్తులు టిడిపి నాయకులు, కార్యకర్తలు పులివర్తి వినీల్ కు స్వాగతం పలికారు. గ్రామ పెద్దలు మరియు గ్రామస్తులు నడివీధి గంగమ్మ జాతర అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామస్థులు. జాతర వేడుకలను పురస్కరించుకుని గ్రామనడిబొడ్డున కొలువుదీరిన గంగమ్మ వారి విగ్రహాన్ని పసుపు కుంకుమలతో సుగంధభరిత పుష్పాలతో విశేషంగా అలంకరించారు. పులివర్తి వినీల్ నడివీధి గంగమ్మను దర్శించుకున్న అనంతరం వారు మాట్లాడుతూ చంద్రగిరి మండలం పరిధిలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆరు ఆరోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో ఆనందంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు పులివర్తి వినీల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు నాయుడుని కలిసిన గంధమనేనిజయశంకర్ నాయుడు..

ఎస్ఆర్ పురం ఏప్రిల్ 3 (మనం న్యూస్): ఎస్ఆర్ పురం టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు గురువారం అమరావతి సెక్రటేరియట్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు ని మర్యాదపూర్వకంగా కలిసి దృశ్య సాల్వతో సన్మానించారు అనంతరం గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ అభివృద్ధి కొరకు భరోసానిచారు . ఈ కార్యక్రమంలో టిడిపి మండల ఉపాధ్యక్షుడు నిరంజన్ రెడ్డి తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,.



# రెవెన్యూ సమస్యలు పరిష్కారంలో అలసత్వం వీడండి

**సమస్యల పరిష్కారానికి శ్రద్ధ పెట్టండి: జిల్లా కలెక్టర్**




కుప్పం,ఏప్రిల్ 03 మనం న్యూస్: రెవెన్యూ సమస్యల పరిష్కారం నకు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పని చేయాలని నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ హెచ్చరించారు..గురువారం కుప్పం ఎంపీడీఓ కార్యాలయంలో కుప్పం నియోజకవర్గం నకు సంబంధించి కుప్పం, గుడిపల్లి రామకుప్పం, శాంతిపురం మండలాల తహసీల్దార్ లు డీటీలు ఆర్ ఐ లు, వీఆర్ఓ లతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రెవెన్యూ అధికారులు, సిబ్బంది వారి పరిధిలో గల గ్రామాల వారీగా అందిన సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పనిచేయాలన్నారు...రెవిన్యూ సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రజలు రెవెన్యూ కార్యాలయాలకు రావడం జరుగుతుందని, అలా వచ్చిన వారితో మర్యాదపూర్వకంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించే విషయంలో చొరవ చూపాలన్నారు. నియమ నిబంధనలకు లోబడి సమస్యలనుపరిష్కరించాలని, పరిష్కారం చేయడంలో కాలయాపన తగదని,ఇలాంటి వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు..అందిన అర్జీలను నిర్దేశించిన సమయానికి పరిష్కారమయ్యే సమస్యలను పరిష్కరించడం లో అలసత్వం వహించి బాధ్యత రాహిత్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు..సమస్యల పరిష్కారంలో పారదర్శకంగా అధికారులు పనిచేయాలని తెలిపారువెబ్లాండ్ ప్యూరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు.ప్రభుత్వ స్థలాలను గుర్తించడం జరిగిందని వాటిని పరిరక్షించాలన్నారు.ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేసే సరుకులను సకాలంలో కార్డుదారులకు అందజేయాలన్నారు.ఈ సమావేశంలో భాగంగా మండలాల వారీగా మ్యూటే షన్ లు,ఎఫ్ లైన్ పిటిషన్, ఆర్ ఓ ఆర్ సంబంధిత అంశాలపై సమీక్షించారు.ఈ సమావేశంలో కుప్పం ఆర్డీఓ శ్రీనివాసులు, డి ఎస్ ఓ శంకర న్,కుప్పం, గుడిపల్లి, రామకుప్పం,శాంతిపురం తహసిల్దార్ లు చిట్టిబాబు, సీతారాం,కౌలేష్, శివయ్య సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య నివారణ కు చర్యలు చేపట్టండి

**ఏప్రిల్ 15 తర్వాత ఉష్ణోగ్రతలు మరింత పెరగనున్నాయి.**

**అధికారులు అప్రమత్తంగా ఉండండి: జిల్లా కలెక్టర్**



కుప్పం,ఏప్రిల్ 03 మనం న్యూస్: వేసవి ని దృష్టిలో ఉంచుకొని కుప్పం నియోజకవర్గం లో ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఎంపీడీఓ లను,ఆర్ డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. గురువారం కడ ప్రాజెక్ట్ కార్యాలయంలో కుప్పం నియోజకవర్గానికి సంబంధించి కుప్పం మునిసిపాలిటీ మరియు నాలుగు మండలాల పరిధిలో ప్రస్తుతం ఉన్న తాగునీటి వనరులు, సంబంధిత అంశాలపై ఎంపీడీఓలు,ఆర్ డబ్ల్యూఎస్ అధికారులతో జిల్లా కలెక్టర్, కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ తో కలిసి సమీక్షించారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... వేసవిని దృష్టిలో పెట్టుకొని అధికారులు ప్రజలకు తాగునీటికి ఇబ్బందులు లేకుండా అవసరమైన అన్ని ముందస్తు ఏర్పాట్లు చేయాలని,ఇది వరకే సూచించడం జరిగిందని దీన్ని పూర్తి స్థాయిలో పర్యవేక్షించాలని ఆదేశించారు. జిల్లా లో భూగర్భ జలాల నీటిమట్టం తగ్గుతున్నదని దీన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులు క్షేత్రస్థాయిలో పంచాయతీ సెక్రటరీలు,ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తుగా ఏర్పాట్లు చేయడంలో పూర్తి బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలన్నారు.గ్రామ పంచాయతీ నిధులను తాగునీటి సమస్య పరిష్కారానికి వినియోగించడం లో అందుకు సంబంధించిన పూర్తి వివరాలను నమోదు చేయాలన్నారు.సమస్య ఉన్నచోట బోర్లకు డిపనింగ్ చేయడం, అవసరమైన చోట కొత్త బోర్లు వేయడం జరుగుతున్నదని, బోర్లు వేసినప్పటికీ విద్యుత్ కనెక్షన్ లేకపోవడంతో తాగునీరు సరఫరా చేయలేక పోతున్నామని కలెక్టర్ దృష్టికి అధికారులు తీసుకొని రాగా.. కలెక్టర్ వెంటనే స్పందించి రెస్కో అధికారులతో మాట్లాడి వెంటనే సమస్య ను పరిష్కరించాలనిఆదేశించారు. కుప్పం మునిసిపాలిటీ, మండలాల వారీగా తాగునీటి సమస్య పరిష్కారానికి తీసుకున్న చర్యలపై సమీక్షించారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### కుప్పం నియోజక వర్గంలో నరేగా కింద పాఠశాలలలో

# ప్లే గ్రౌండ్, కాంపౌండ్ వాల్ ఏర్పాటు

**ప్రతిపాదన లను ఏప్రిల్ 30లోపు సిద్ధం చేయండి: జిల్లా కలెక్టర్**



కుప్పం ఏప్రిల్ 03 మనం న్యూస్: కుప్పం నియోజకవర్గం లోని హైస్కూల్స్,మోడల్ స్కూల్స్, కేజీబీవీ స్కూల్ కి సంబంధించి నరేగా కింద ప్లే గ్రౌండ్, ప్రహరీ గోడల నిర్మాణానికి మొదటి విడతలో 60 పాఠశాలలను ఎంపిక చేయడం జరుగు తుందని, అందుకు సంబంధించిన ప్రతిపాదనలను ఏప్రిల్ 30 వ తేదీ లోపు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సమగ్ర శిక్ష ఏపీసి వెంకట రమణ ను ఆదేశించారు. గురువారం కడ కార్యాలయం లో కుప్పం నియోజకవర్గానికి సంబంధించిన ఎంఈఓలు ఇతర సంబంధిత అధికారుల తో జిల్లా కలెక్టర్,కడ పిడి వికాస్ మర్మత్ తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు ఆటల ద్వారా మానసిక ఉల్లాసానికి ఏర్పడుతుందని ఇందుకు ఆటస్థలాలు ఎంతగానో ఉపయోగపడుతుందనన్నారు. ఉన్నత పాఠశాలలు, కేజీబీవీ, మోడల్ స్కూల్స్ లలో ఆటస్థలం ఏర్పాటు కు అవకాశం పాఠశాలలో మరియు ప్రహరీ గోడ లేని పాఠశాలలను గుర్తించాలని ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను ఏప్రిల్ 30 తేదీ లోపు సిద్ధం చేయాలని ఆదేశించారు ఇందులో భాగంగా మొదటి విడతలో 60 పాఠశాలలను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### కుప్పం నియోజకవర్గంలో ఎంపిక చేసిన దేవాలయాల అభివృద్ధికి

# అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేయండి



కుప్పం, ఏప్రిల్ 03 మనం న్యూస్: కుప్పం నియోజకవర్గంలో ఎంపిక చేసిన దేవాలయాల అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలను ఏప్రిల్ 15 రోజుల్లో సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ దేవాదాయశాఖ ఎస్ ఈ ని ఆదేశించారు. గురువారం కుప్పం హార్టికల్చర్ హబ్ లో కుప్పం నియోజక వర్గం లో ఎంపిక చేయబడ్డ దేవాలయాల అభివృద్ధికి సంబంధించి దేవాదాయ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్, కడ పిడి వికాస్ మర్మత్ తో కలిసి సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. కుప్పం నియోజక వర్గంలో 11 దేవాలయాల అభివృద్ధి లో భాగంగా కుప్పం,పరమ సముద్రం లో గల బేట్రాయ స్వామి దేవాలయానికి రూ.2.66 కోట్ల తో, నూలుకుంట లో కదిరి నరసింహ స్వామి దేవాలయానికి రూ.1.35 కోట్ల తో,శాంతిపురం మండలం రాళ్ళ బూదుగురు కోదండ రామస్వామి ఆలయానికి రూ. 7.85 కోట్లతో పనులు చేపట్టేందుకు టెండర్లు పిలవడం జరిగిందని తెలిపారు. ఇవి కాకుండా మిగిలిన 8 దేవస్థానాలు అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలను ఏప్రిల్ 15 వ తేదీ లోపు సిద్ధం చేయాలని దేవాదాయ శాఖ ఎస్ ఈ సతీష్ ను ఆదేశించారు. ఈ సమావేశంలో దేవాదాయ శాఖ డిఈ జనార్దన్ రావు, జిల్లా ఎండో న్మెంట్ అధికారి చిట్టెమ్మ,ఇన్స్పెక్టర్ శశి కుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వక్ఫ్ సవరణ చట్టంపై మాట్లాడే నైతిక హక్కు వైకాపాకు లేదు

**వైసీపీ హయాంలో వక్ఫ్ భూముల్లో ఆక్రమణలు**

**ముస్లింల ఆస్తుల పరిరక్షణకు, సంక్షేమానికి సీఎం చంద్రబాబు హామీ**

**టిడిపి హయాంలోనే ముస్లింల అభివృద్ధి**

**టిడిపి జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు,ఎమ్మెల్యే షాజహాన్ బాషా స్పష్టం**



మదనపల్లె, ఏప్రిల్ 3,మనం న్యూస్ : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ చట్టం-2024పై ముస్లిం మైనార్టీలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రాష్ట్రంలో ముస్లింల ఆస్తుల పరిరక్షణకు, సంక్షేమానికి సీఎం చంద్రబాబు నాయుడు హామీ ఇవ్వడం జరిగిందని టిడిపి జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు,ఎమ్మెల్యే షాజహాన్ బాషాలు స్పష్టం చేశారు.గురువారం బెంగళూరు బస్టాండులోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు వక్ఫ్ సవరణ చట్టంపై వివరణ ఇచ్చారు.ఈ సందర్భంగా చమర్తి జగన్మోహన్ రాజు మాట్లాడుతూ ముస్లింల మనోభావాలను గౌరవిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వక్ఫ్ సవరణ చట్టం-2024పై కొన్ని సూచనలు,సలహాలు ఇవ్వగా వాటిని కేంద్ర ప్రభుత్వం స్వీకరించి చట్టంలో మార్పులు చేర్పులు చేసిందన్నారు.ఏపీలోనే కాకుండా దేశంలోని ఏఒక్క ముస్లింకి ఇబ్బంది లేకుండా చూడడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు.వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకై సీఎం చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారన్నారు.అనంతరం మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ వక్ఫ్ సవరణ చట్టంపై మాట్లాడే నైతికహక్కు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి,వైకాపా నాయకులకు లేదని విమర్శించారు.వైకాపా పాలనలో రాష్ట్రం అస్తవ్యస్తంగా తయారైందని,ఏపీ ప్రజల శ్రేయస్సు కోసమే టిడిపి,జనసేన,బిజెపి పొత్తుగా ఏర్పడ్డాయన్నారు.వైకాపా నాయకులు అంతులేని అవినీతికి పాల్పడ్డారని,వేలాది ఎకరాలు భూములు కబ్జా చేశారని ఆరోపించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గొప్ప పరిపాలనదక్షుడని ముస్లిం సమాజానికి అండగా నిలిచారని కొనియాడారు.వక్ఫ్ సవరణ చట్టం-2024లో కొన్ని మార్పులు,చేర్పులు చేయుటకు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించడంలో సఫలీకృతులయ్యారన్నారు.మదనపల్లి వైకాపా ఇన్చార్జ్,ఆ పార్టీ నాయకులు వక్ఫ్ సవరణ చట్టం-2024లో అవగాహన లేని వ్యాఖ్యలు చేస్తున్నారని ఇది సమంజసం కాదన్నారు.వక్ఫ్ సవరణ చట్టం-2024 కూటమి ప్రభుత్వం మద్దతు తెలిపినందుకు తనను రాజీనామా చేయమంటున్నారని,అంతకు ముందు ఆ పార్టీ నాయకులు చేసిన నిర్వాకాల గురించి తెలుసుకోవాలన్నారు.మదనపల్లె నియోజకవర్గంలో వైకాపా నాయకులు ఎన్ని ఎకరాలు కబ్జాలు చేశారో తనతో వస్తే నిరూపిస్తానని,వారు చేసిన ఘనకార్యాలు ఎన్నో ఉన్నాయని వాటిని సందర్భం వచ్చినప్పుడు వివరిస్తానని తెలిపారు.వక్ఫ్ సవరణ చట్టం-2024పై ముస్లిం మైనార్టీలకు ఎటువంటి అపోహలు అవసరం లేదని,ముస్లిం మైనార్టీ లోకానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు.ఇప్పటికైనా వైకాపా నాయకులు అనవసరపు విమర్శలు మాని రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో యువనాయకుడు జునైద్ అక్బరీ,ఆర్.జె.వెంకటేష్,ఎస్.ఏ.మస్తాన్,షంషీర్,ముసలికుంట నాగయ్య,,మండిపల్లి మధుసూదన్ రెడ్డిపెద్దసంఖ్యలో టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇంటి నుండి చెత్త సేకరణ కార్యక్రమం




వెదురు కుప్పం. మనం న్యూస్ ఏప్రిల్ 3 : వెదురు కుప్పం మండలం పచ్చిక పాలం లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇంటి నుండి చెత్త సేకరణ కార్యక్రమంలో భాగంగా ఐ వీ ఆర్ ఎస్ ఫోన్ కాల్స్ ద్వారా ప్రజా అభిప్రాయాన్ని సేకరించుటకు వెదురుకుప్పం మండలంలోని 5 పంచాయతీలు (పచ్చికాపల్లం,కొమరగుంట, వెదురుకుప్పం, పాతగుంట %ు% నల్ల వెంగనపల్లి) ఎంపిక కాబడినందున గ్రామపంచాయతీల లోని అన్ని ఆవాసాల్లో విధిగా చెత్త సేకరణ జరగాలని మరియు వివిధ రకాల ప్రసార మాధ్యమాల ద్వారా ముఖ్యంగా మైక్ అనౌన్స్మెంట్, కరపత్రాలు, బ్యానర్స్ %ు% స్వయం సహాయక సంఘాల ద్వారా ఐవీఆర్ఎస్ కార్యక్రమాన్ని అందరికీ తెలియజేసి 100% ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా %ు% ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ కార్యక్రమం పై అవగాహన కల్పించడం కొరకు వెదురుకుప్పం ఎంపీడీవో పురుషోత్తం 5 గ్రామపంచాయతీలో పర్యటించి పంచాయతీ కార్యదర్శులకు %ు% గ్రీన్ అంబాసిడర్స్ కి పలు సూచనలు చేయడం జరిగింది.

## ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్ లో విద్యార్థుల ప్రతిభ



పలమనేరు ఏప్రిల్ 3 మనం న్యూస్: పలమనేర్ లోని, శ్రీ చైతన్య పాఠశాలలో, ఐ ఎన్ టి ఎస్ ఓ సెకండ్ లెవెల్, ప్రతిభా పోటీల్లో, విద్యార్థులు ప్రతిభ చాటినట్లు ప్రిన్సిపల్ వి సుభాని తెలిపారు. ఈ మేరకు విద్యార్థులకు, అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ....విద్యార్థిని రమ్యశ్రీ గ్రాండ్ షిఫ్ట్ పొందగా, డివి తేజేష్ రెండవ స్థానాల్లో నిలిచారన్నారు. 150 మంది బంగారు పతకాలు సాధించారని తెలియజేశారు. అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ చక్రధర్, కోఆర్డినేటర్ రవి, ప్రిన్సిపల్ సుభాని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 15న ఉచిత కంటి పరీక్ష చికిత్స శిబిరం



చౌడేపల్లి ఏప్రిల్ 3 మనం న్యూస్: ఈనెల 15న స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత కంటి పరీక్ష చికిత్స శిబిరం నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారి పవన్ కుమార్ తెలిపారు గురువారం స్థానిక ఆరోగ్య కేంద్రంలో ఆయన మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రం కోలారు ఆర్ ఎల్ జాలప్ప ఆసుపత్రి పరిశోధన కేంద్రం దేవరాజ అరసు వైద్య మహా విద్యాలయం ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహిస్తారు అన్నారు శిబిరం నందు కంటి పరీక్షలు చేసి శుక్లమునకు ఆపరేషన్ అవసరమని గుర్తించిన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయబడునని సలహాతో ఉచిత లింక్స్ సైతం అమర్చబడుతుందన్నారు ఆపరేషన్ల కొరకు వెళ్లిన వారికి ఆర్.ఎల్ జలప్ప ఆసుపత్రిలో విజయవంతంగా చేస్తారన్నారు ఉచిత వాహన సదుపాయం భోజన వసతి కల్పిస్తారన్నారు ఆసక్తి గలవారు కంటి ఆపరేషన్కు వెళ్లదలచిన వారు ఆధార్ కార్డు రేషన్ కార్డు నకలు తీసుకురావాలని ఆయన సూచించారు.


## కుప్పం కడాకార్యాలయంలో జిల్లా కలెక్టర్, కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ గారిని కలిసిన

**ఎమ్మార్పీఎస్ నాయకులు**




కుప్పం ఏప్రిల్ 3 మనం న్యూస్: కుప్పం నియోజకవర్గం లో ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించాలని జిల్లా కలెక్టర్, కడా ప్రాజెక్ట్ డైరెక్టర్ గారిని కలిసి వినతిపత్రం అందజేసిన ఎమ్మార్పీఎస్ చిత్తూరు జిల్లా అధ్యక్షులు ప్రకాష్ మాదిగ అలాగే రామకుప్పం మండలం గడ్డూరు గ్రామానికి చెందిన అమర్నాథ్ కుమార్తె స్రవంతి(9) తలస్సేమియా వ్యాధితో బాధ పడుతున్న విషయం మీద కలెక్టర్ గారికి అర్జీ ద్వారా సహాయం చేయమని కోరడమైనది మరియు కుప్పం మండలం మిట్టపల్లి పంచాయతీ, వేపూరు గ్రామానికి చెందిన దాదాపు 20 యనాది కుటుంబాలకు ఇళ్ల స్థలం మంజూరు చేయాలని కలెక్టర్ గారిని కోరడమైనది అందుకు సానుకూలం గా స్పందించిన జిల్లా కలెక్టర్ మరియు కడాప్రాజెక్ట్ డైరెక్టర్ ఈ కార్యక్రమం లో ఎంఎస్పీ రామకుప్పం మండల అధ్యక్షులు గోవిందు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ సతీష్ మాదిగ, కుప్పం నియోజకవర్గ ఇంచార్జ్ కుమార్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ సర్వసభ్య సమావేశం విజయవంతం చేయాలి.



కలికిరి ఏప్రిల్ 3 మనం న్యూస్ : తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గం శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అధ్యక్షతన కలికిరి మండలం నగిరిపల్లి లో ఈనెల 5 వ తేదీ శనివారం సాయంత్రం 5 గంటల కు పీలేరు నియోజకవర్గం తెలుగుదేశంపార్టీ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే కార్యదర్శి ఒక ప్రకటన తెలిపారు. పీలేరు నియోజకవర్గం లోని పీలేరు, కలికిరి, వాయల్పాడు, గుర్రంకొండ, కలకడ, కేవీ పల్లి మండలాల పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర పార్టీ కార్యవర్గ సభ్యులు, పార్లమెంట్ పార్టీ కార్యవర్గ సభ్యులు, పీలేరు నియోజకవర్గం పార్టీ అనుబంధసంఘాల అధ్యక్షులు,క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇంచార్జిలు, బూత్ కన్వీనర్లు, పార్టీ గ్రామం మరియు పట్టణ అధ్యక్షులు, పార్టీ అనుబంధసంఘాల అధ్యక్షులు,నల్లారి అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న స్కూటర్ ఒకరికి గాయాలు




పుంగనూరు ఏప్రిల్ 3 మనంన్యూస్: పుంగనూరు మండలం మ(ద్రిమాకులపల్లి గ్రామ సమీపంలో పుంగనూరు- రాయలపేట రోడ్డు ప్రమాదం జరిగింది రాయలపేట గ్రామానికి చెందిన ముని వెంకటప్ప కుమారుడు సుబ్రహ్మణ్యం(30) బైకుపై పుంగనూరుకు బయలుదేరాడు మార్గమధ్యంలో మ(ద్రిమాకులపల్లి వద్ద అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్నాడు తీవ్రంగా గాయపడిన సుబ్రహ్మణ్యం స్థానికులు 108 వాహనానికి కాల్ చేసి 108 వాహనంలో సుబ్రమణ్యాన్ని పుంగనూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## ట్రెసబుల్ పాలను సరఫరా చేయడానికి మిల్కీ మిస్ట్ తో మిల్క్ లైన్ భాగస్వామ్యం

తిరుపతి ఏప్రిల్ 3 మనం న్యూస్ : ఇన్నోటెర్రా యొక్క పాడి, పశువుల మేత వ్యాపార సంస్థ అయిన మిల్క్‌లేన్, మిల్కీ మిస్ట్ యొక్క విస్తరిస్తున్న ఉత్పత్తి శ్రేణికి అధిక-నాణ్యత, 100 శాతం మూలం గుర్తించదగిన (ట్రేసబుల్) పాలను సుస్థిరదాయకంగా సరఫరా చేయడానికి భారతదేశంలోని అత్యంత వినూత్నమైన పాల బ్రాండ్‌లలో ఒకటైన మిల్కీ మిస్ట్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ప్రకటించింది. మిల్క్‌లేన్ తన పటిష్ఠ రైతుల నెట్‌వర్క్,కఠినమైన నాణ్యత నియంత్రణను ఉపయోగించి ప్రీమియం పాలను సరఫరా చేస్తుందని మిల్క్‌లేన్ మేనేజింగ్ డైరెక్టర్ హరీష్ శర్మ తెలిపారు.మరో వైపున మిల్కీ మిస్ట్ తన అధునాతన ప్రాసెసింగ్ టెక్నాలజీని, మార్కెట్ పరిధిని ఉపయోగించి అత్యుత్తమ పాల ఉత్పత్తులను అందిస్తుంది. ఈ సహకారం ముడి పాల నాణ్యత, సరఫరా గొలుసు పారదర్శకత, కార్యాచరణ సామర్థ్యం వంటి కీలకమైన పరిశ్రమ సవాళ్లను పరిష్కరిస్తుందన్నారు. అంతిమంగా రైతులు, వినియోగదారులు ఇద్దరికీ ప్రయోజనం చేకూరుస్తుందన్నారు. రూ. 400 కి పైగా కోట్ల ఒప్పందం ప్రకారం, మిల్క్‌లేన్ మూడు సంవత్సరాలకు పైగా కాలానికి మిల్కీ మిస్ట్‌కు రోజుకు 100 కిలోలీటర్ల ప్రీమియం పాలను సరఫరా చేస్తుంది. ఈ భాగస్వామ్యం 10,000 మంది కి పైగా రైతులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరుస్తుందన్నారు. న్యాయమైన ధర, అధిక పోషకాహార పశువుల దాణా ఉత్పత్తులను పొందేలా చేస్తుందన్నారు. మిల్కీ మిస్ట్ ప్రాసెసింగ్ కేంద్రాలకు అధిక స్వచ్ఛత కలిగిన పాలు మాత్రమే చేరేలా చూసుకోవడానికి, మిల్క్‌లేన్ తన100 శాతం బల్క్ మిల్క్ కూలర్ మోడల్ ఆపరేషన్లు, వినూత్నమైన స్టెయిన్‌లెస్ స్టీల్ డబ్బా పంపిణీ వ్యవస్థను, సేకరణ కేంద్రాలలో కఠినమైన యాంటీబయాటిక్స్,కల్తీ పదార్థాల పరీక్షలతో సహా కఠినమైన నాణ్యత నియంత్రణ ప్రోటోకాల్‌లను ఉపయోగిస్తుందని చెప్పారు.

## ఎదురెదురుగా ఢీకొన్న రెండు లారీలు డ్రైవర్లకు తీవ్ర గాయాలు....




గుడిపాల. ఏప్రిల్ 3 మనం న్యూస్ మండలంలోని చిత్తూరు చెన్నై జాతీయ రహదారి చీలపల్లి సిఎంసి ఆస్పత్రి సమీపంలో గురువారం ఎదురెదురుగా రెండు లారీలు ఢీకొన్న ఘటన చోటుచేసుకుంది ఎస్సై రామ్మోహన్ కథనం మేరకు చెన్నై నుండి చిత్తూరు వైపుగా వెళుతున్న కంటైనర్ను చిత్తూరు నుండి చెన్నై వైపు వెళ్తున్న కంటైనర్ లారీ డ్రైవర్ మరియప్పన్ అతివేగం మరియు నిర్లక్ష్యంగా వాహనాన్ని నడిపి మండలంలోని చిలపల్లి సీఎం ఆస్పత్రి వద్ద చెన్నై నుండి చిత్తూరు వైపు వస్తున్న లారీ కంటైనర్ను ఎదురుగా ఢీకొనడంతో రెండు లారీలు పూర్తిగా నుజు నుజ్జు కావడంతోపాటు డ్రైవర్ కాళీశ్వరన్(35) కు తీవ్ర గాయాలు కాగా అదేవిధంగా నిర్లక్ష్యంగా వాహనాన్ని నడిపి ప్రమాదానికి కారణమైన మరియప్పన్ కూడా తీవ్ర గాయాలు కావడంతో చిలపల్లి సిఎంసి ఆసుపత్రి నందు చికిత్స నిమిత్తం చేర్పించడం జరిగిందని ఆయన తెలిపారు ఈ సందర్భంగా ప్రమాద ఘటనపై చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ ఆరా తీశారు ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు కుమారస్వామి మోహన్ లను సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు అందించేలా చర్యలు చేపట్టారు

## శక్తి యాప్ పై విద్యార్థినులకు అవగాహన.



కలికిరి ఏప్రిల్ 3 మనం న్యూస్:ఆపత్కాలంలో మహిళల, బాలికల సంరక్షణ కు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన శక్తి యాప్ డౌన్ లోడ్ చేసుకోవాలని హెడ్ కానిస్టేబుల్ మదనమోహన్ రెడ్డి, కానిస్టేబుల్ కల్పన విద్యార్థులకు సూచించారు. గురువారం శక్తి యాప్ పై స్థానిక ఎస్ డబ్ల్యూ ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో విద్యార్థినులకు అవగాహన కల్పించారు. మొబైల్ ఫోన్ లోని గూగుల్ ప్లే స్టోర్ లో డౌన్ లోడ్ చేసుకోవాలని అన్నారు. శక్తి యాప్ ద్వారా మహిళలు, బాలికలు అత్యవసర పరిస్థితుల్లో పోలీసుల సహాయాన్ని పొందవచ్చునని పేర్కొన్నారు. యాప్ లోని ఎస్ వో ఎస్ బటన్ నొక్కడం ద్వారా మరియు ఫోన్ ను షేక్ చేయడం ద్వారా ఆపద సమయంలో పోలీసులు ద్వారా రక్షణ పొందవచ్చునన్నారు.

## అమ్మపై... తండ్రి వేధిస్తున్నాడని.. కొడుకు వాదులాటలో తండ్రి మృతి..

### సీఐ హనుమంతప్ప , ఎస్సై సుమన్, దర్యాప్తు చేస్తామన్నారు,,



ఎస్ఆర్ పురం ఏప్రిల్ 3 (మనం న్యూస్).. ఎస్ ఆర్ పురం మండలం ఎగువ పాపిరెడ్డి గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. సీ ఐ హనుమంతప్ప వివరాల మేరకు ఎస్సార్ పురం మండలం ఎగువ పాపిరెడ్డి గ్రామం లో శ్రీనివాసులు(60), మందిడి, తన భార్య పిల్లలతో కలిసి కాపురం ఉంటున్నాడు. ఈ క్రమంలో అతను తాగుడుకు బానిసై తన భార్యను నిరంతరం వేధించెవాడు. ఇది కొన్నాళ్ళుగా గమనించ సాగిన కుమారుడు నాగరాజు (30)నిరంతరం గా భరించ సాగాడు. ఈ క్రమంలో గురువారం తను తండ్రికి, అమ్మ పై గొడవకు దిగాడు. ఈ వాదులాటలో శ్రీనివాసులకు గాయలై ప్రాణం విడిచాడని సీ ఐ వెల్లడించారు. ఈ ఘటన పై కేసు ధర్యాప్తు చేస్తున్నట్లు సీ ఐ, ఎస్ ఐ సుమన్ తెలిపారు.

## అనుమతి లేని భవనాలపై చర్యలు

### టి.ఉదయ్ కుమార్



కురబలకోట, ఏప్రిల్ 3, మనం న్యూస్: మండలంలోని అంగళ్లు పంచాయతీ పరిధిలో అనుమతి లేకుండా నిర్మిస్తున్న భవనాలపై తగు చర్యలు తప్పవని గ్రామ కార్యదర్శి టి.ఉదయ్ కుమార్ హెచ్చరించారు. అనుమతి లేని భవనాలకు ఎలాంటి సౌకర్యాలు కల్పించబడవన్నారు. అంతేకాదు చట్టపరమైన చర్యలతో పాటు అక్రమ కట్టడాలను కూల్చి వేయడం జరుగుతుందని గురువారం తెలిపారు.

# ఎన్నో ఏళ్ళ కష్టానికి తెరదించిన పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్

### ఎమ్మెల్యే చొరవతో మట్టపల్లె దళితవాడలో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

### నీటి సమస్య పరిష్కరించడంతో హర్షం వ్యక్తం చేస్తున్న మట్టపల్లె దళితవాడ ప్రజలు



ఐరాల ఏప్రిల్ 3 మనం న్యూస్: పూతలపట్టు నియోజకవర్గం, ఐరాల మండలం, పుల్లూరు పంచాయతీ పరిధిలోని మట్టపల్లె దళితవాడ ప్రజలు ఎన్నాళ్లుగానో తాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ సమస్యను పరిష్కరించమని గత ప్రభుత్వ ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా ఎటువంటి చర్యలు తీసుకోలేదు. అనేక మార్లు తమ సమస్యలను పరి విధాలుగా ప్రజలు ఈ సమస్యను ఎత్తిచూపినా, పట్టించుకునే నాధుడే లేకుండా పోయారు. పూతలపట్టు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ తరపున ఎమ్మెల్యే గెలిచిన శ్రీ కలికిరి మురళీమోహన్ ప్రజల సమస్యలు తెలియగానే వేంటనే స్పందిస్తున్నారు. మట్టపల్లె దళితవాడ ప్రజలు ఎన్నో ఏళ్లుగా తాము ఎదుర్కొంటున్న త్రాగునీటి సమస్యను ఐరాల మండల టిడిపి అధ్యక్షులు గిరిధర్ బాబు, చిత్తూరు పార్లమెంటు ఉపాధ్యక్షులు గంగారపు హరిబాబు నాయుడు దృష్టికి తీసుకొచ్చిన వేంటనే ఈ సమస్యను స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల కష్టాలను అర్థం చేసుకున్న ఎమ్మెల్యే, తాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఆదేశిస్తూ యుద్ధ ప్రాతిపదికన బోరు వేయించే చర్యలు తీసుకున్నారు. దాదాపు 900 అడుగుల లోతు వరకు బోరు తవ్వగా, పుష్కలంగా నీరు లభించింది. దీంతో స్థానిక సర్పంచ్ మునిరత్నం ఆధ్వర్యంలో నీటి బోరు వద్ద ప్రత్యేక పూజలు చేశారు. నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దొరకడంతో మట్టపల్లె దళితవాడ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. గతంలో ఎన్నిసార్లు ప్రయత్నించినా ఎటువంటి ఫలితం రాకపోయినా, స్థానిక ఎమ్మెల్యే తమ సమస్యను అర్థం చేసుకున్న తీరుపై, తమ సమస్యకు పరిష్కారం దొరకడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. గ్రామస్తులు ఎమ్మెల్యేకు మరియు నాయకులకు కృతజ్ఞతలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా చిత్తూరు పార్లమెంటు రైతు సంఘం ఉపాధ్యక్షులు గంగారపు హరిబాబు నాయుడు మాట్లాడుతూ, "గత ప్రభుత్వం హయాంలో ఎన్నిసార్లు మా సమస్యను ప్రస్తావించినా ఎవరూ పట్టించుకోలేదు. కానీ, ఇప్పుడు టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వెంటనే స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించిందని" తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి వేగంగా స్పందించే ప్రభుత్వం, ఎమ్మెల్యే ఉండటం నిజంగా గొప్ప విషయమని అన్నారు.

# సిపిఐ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన దీక్ష

### నిరుపేదలు సమర్పించిన అర్జీలను తహసిల్దార్ గారికి ఎంక్వయిరీ చేయాలి

### లబ్ధిదారులను గుర్తించి ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి






చిత్తూరు నగరంలోని నిరుపేదలకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో గురువారం చిత్తూరు అర్బన్ తహసిల్దార్ కార్యాలయం ముందు నగర కార్యదర్శి గోపీనాథ్ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజు మాట్లాడుతూ చిత్తూరు నగరంలోని వివిధ వార్డులో నివాసం ఉంటున్న నిరుపేదలను గుర్తించి సిపిఐ ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 10వ తారీఖున తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టి అర్జీలు సమర్పించడం జరిగింది . అందులో భాగంగానే గురువారం ఉదయం చిత్తూరు అర్బన్ తాసిల్దార్ కార్యాలయం ముందు సిపిఐ ఆధ్వర్యంలో నిరుపేదలు తాసిల్దార్ సమర్పించిన ఆర్జీలపై ఎంక్వయిరీ చేసి అర్హత గల లబ్ధిదారులను గుర్తించి ప్రభుత్వం కుల, మతాలకు అతీతంగా, రాజకీయ పార్టీలకు ఆతీతంగా ఎస్సీ, ఎస్టీ, బిసి, ముస్లిం, క్రిస్టియన్, మైనారిటీలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు తేనబండ తిరుపతి బెంగళూరు బైపాస్ లో కడగాలు వేసి నష్టపోయిన నిరుపేదలకు గత ప్రభుత్వం 90 పట్టాలు అనుపల్లి కొత్త లే అవుట్ నందు మంజూరు చేసింది ఎన్నికల కోడ్ వచ్చినందున సర్వే చేయకుండా జాప్యం జరిగింది ప్రస్తుతం ఉన్న తాసిల్దార్ గారి దృష్టికి తీసుకుపోవడం జరిగింది తాసిల్దార్ గారు కూడా స్పందించి సర్వే చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగిందిగత తెలుగుదేశం ప్రభుత్వంలో నిరుపేదలకు ప్రజలకు టిడ్కో గృహాలకు అప్పటి ప్రభుత్వం లబ్ధిదారుల వద్ద 500 రూపాయలు నుండి లక్ష రూపాయలు వరకు డిపాజిట్ తీసుకొని ప్రభుత్వం మారడంతో వైయస్సార్సిపి ప్రభుత్వం గత ఐదు సంవత్సరాలుగా కాలయాపన చేస్తూ లబ్ధిదారులను మోసం చేసింది. టిడ్కో గృహాలను ప్రారంభించిన తెలుగుదేశం ప్రభుత్వమే ప్రస్తుతం అధికారులు ఉంది ఇప్పటికైనా ప్రభుత్వం, సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని ఎవరైతే డిపాజిట్ చెల్లించారో వారికి గృహాలను కేటాయించాలని డిమాండ్ చేశారు నిరుపేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసేంతవరకు సిపిఐ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. ఈరోజు జరిగిన కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి వి సీ గోపీనాథ్, సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు కే మణి జిల్లా కార్యవర్గ సభ్యులు దాసరి చంద్ర, కె రమాదేవి, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎం విజయ్ కుమార్, హెచ్ బాలాజీ రావు, ఏ.కవిత, కే లతా రెడ్డి తోపాటు ఇండ్ల స్థలాల సాధన కమిటీ సభ్యులు ప్రమీల, దీప,లావణ్య, మల్లిక, భారతి, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

చిత్తూర్ అర్బన్ మండల తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి గారు వెంటనే స్పందించి నిరసన చేపడుతున్న వారి వద్దకు వచ్చి వినతి పత్రాన్ని అందుకొని త్వరలోనే ప్రభుత్వం అధికారుల సూచనల మేరకు ఎంక్వయిరీ చేసి లబ్ధిదారులను గుర్తిస్తామని హామీ హామీ ఇవ్వడంతో నిరసన దీక్షను విరమించారు.

# ఎస్వీ వైద్య కళాశాల తల్లిపాల నిధి ప్రథమ వార్షికోత్సవం







తిరుపతి ఏప్రిల్ 3 మనం న్యూస్ : తల్లి సృష్టికి ప్రతి సృష్టి అంటూ తిరుపతి మెటర్నిటీ ఆసుపత్రిలో తల్లిపాల నిధి ద్వారా అమ్మతనానికి మరింత ప్రాధాన్యత ఉందని తిరుపతి స్విమ్స్ సంచాలకులు డాక్టర్ ఆర్వి కుమార్ గారు అన్నారు గురువారం ఉదయం మెటర్నిటీ ఆసుపత్రులు రోటరీ తల్లిపాల నితి ప్రథమ వార్షికోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఆయన పుట్టిన బిడ్డల ఆకలి తీర్చడమే కాక రోగనిరోధక శక్తిని పెంచే తల్లిపాలను అందించడానికి ముందుకు వచ్చిన తల్లులకు వందనం అన్నారు సభకు అధ్యక్షత వహించిన ఎస్వీ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పివి చంద్రశేఖరన్ మాట్లాడుతూ ఈ సంవత్సర కాలంలో 20047 లీటర్ల తల్లిపాలను సేకరించి 3475 మంది తల్లి పాలు అవసరమైన పిల్లలకు పంపిణీ చేయడం రోటరీ క్లబ్ చేస్తున్న అత్యుత్తమ సేవ అని కొనియాడారు పల్లి పాల నిధి చైర్మన్ టెంకాయల దామోదరం కో చైర్మన్ రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ సోము రవికుమార్ గారు మాట్లాడుతూ తల్లులు తమ బిడ్డలకు ఇవ్వగా మిగిలిన పాలను తల్లిపాల నిధి కి దానం చేసి తల్లిపాలకు నోచుకోని పిల్లలను ఆదుకోవలసినదిగా విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ కిరీటి డాక్టర్ పార్థసారథి డాక్టర్ ఆర్ఆర్ రెడ్డి డాక్టర్ రవి ప్రభు డాక్టర్ బాలకృష్ణ నాయక్ డాక్టర్ ఉషా కళావతి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు గిట్టుబాటు ధర వేతనాలు కల్పించండి

### డ్వామా పిడి శ్రీనివాస ప్రసాద్



రామచంద్రపురం: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు గిట్టుబాటు ధర గల వేతనాలు కల్పించాలని తిరుపతి జిల్లా నీటి యాజమాన్యపు సంస్థ పథక సంచాలకులు శ్రీనివాస ప్రసాద్ అన్నారు. బుధవారం మండలంలోని అనుపల్లి పంచాయతీ బొప్పరాజు పల్లి గ్రామంలో ఉపాధి హామీ పనులను పరిశీలించారు.

ఉపాధి సిబ్బంది కూలీలకు రోజువారి కూలీ గిట్టుబాటు అయ్యేలా కొలతలు ఇచ్చి పనులు చేయించాలన్నారు. ఉపాధి హామీ పనులను ఎక్కడపడితే అక్కడ చేయకుండా వరద నీరు నిలిచే ప్రాంతాల లోనే ఫారం పాండ్స్, పార్కులేషన్ ట్యాంక్స్, కుంటలో పూడిక తీత పనులు చేపట్టాలన్నారు. ఉపాధి హామీ పనులలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఉపాధి హామీ పనులను నిర్వహణలో మధ్యవర్తులు, కాంట్రాక్టర్లకు తావు లేకుండా నేరుగా కూలీలకే పనులు కల్పించాలన్నారు. ఉపాధి హామీలో కూలీల సంఖ్యను పెంచాలని, పనులలో నాణ్యత పాటించాలని సిబ్బందిని ఆదేశించారు. మాస్టర్లలో పనిచేసే కూలీల పేర్లు తప్ప బినామీ పేర్లను నమోదు చేస్తే క్షేత్ర సహాయకులను ఇంటికి పంపిస్తాను అన్నారు. అనంతరం కూలీల మస్టర్లను తనిఖీ చేశారు. కూలీలకు వేతనాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఏపీవో సుజాత, సాంకేతిక సహాయకులు గోపి, జే ఈ భాగ్యలక్ష్మి, క్షేత్ర సహాయకులు కె నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ టెక్నాలజీ తో స్థిరమైన వ్యాపార ఆర్థిక అభివృద్ధి సాధించవచ్చు





చంద్రగిరి: నేటి ఆధునిక సమాజంలో గ్రీన్ టెక్నాలజీ తో చరమైన వ్యాపార ఆర్థిక అభివృద్ధిని సాధించ వచ్చునని ప్రసిద్ధి హార్దికవేత్త అంతర్జాతీయ ద్రవ్యనిధి సలహాదారు ఢిల్లీకి చెందిన డాక్టర్ చరణ్ సింగ్ అన్నారు. చంద్రగిరి మండలం ఏ రంగంపేట సమీపంలోని ఎంబీయూ లోని కామస్ మరియు మేనేజ్మెంట్ విభాగం ఆధ్వర్యంలో సత్వ,హెర్విక్,ఎస్ కే బిల్డర్స్ అండ్ డెవలపర్స్ సహకారంతో ఎమర్జింగ్, టెక్నాలజీస్,బిజినెస్, సస్టైనబుల్ ఇన్నోవేటివ్ బిజినెస్ ప్రాక్టీసెస్, అండ్ సోషల్ వెల్ బీయింగ్ 2025 రెండవ జాతీయ సదస్సు రెండు రోజుల కార్యక్రమం నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సదస్సులో గ్రీన్ టెక్నాలజీస్ అండ్ ద సర్కులర్ ఎకానమీ విభాగంలో "పాత్ వే ఫర్ సస్టైనబుల్ బిజినెస్ గ్రోత్ "అనే అంశంలో చర్చిస్తూ సేంద్రీయ వ్యవసాయం,స్థిరమైన జీవనశైలుల పాత్ర అనే అంశాన్ని చరణ్ సింగ్ చక్కగా వివరించారు.బెంగళూరు చెందిన గ్రీన్ టెక్నాలజీ నిపుణులు డాక్టర్ చంద్రనాథ్ భాట్లా మాట్లాడుతూ సాంకేతిక అభివృద్ధి,పర్యావరణ పరిరక్షణ,సామాజిక అవసరాల మధ్య సమతుల్యతను విశ్లేషణాత్మకంగా తెలిపారు. హైదరాబాద్ కు చెందిన గ్రీన్ టెక్నాలజీ నిపుణులు దేభాశిష్ ఘోష్ మాట్లాడుతూ వనరులను సమర్థవంతంగా వినియోగించు కోవడం,రీసైక్లింగ్ వ్యర్థాల వాడకాన్ని తగ్గించటం,సహజ సిద్ధమైన ఉత్పత్తుల వాడకంపై పెద్దల నియంత్రణ తగ్గించడం వంటి విషయాలను వివరణాత్మకంగా చెప్పారు. ప్రొఫెసర్ డాక్టర్ సుబ్రమణ్యం ఛానల్ కు మోడరేటర్ గా వ్యవహరించారు.పలు రాష్ట్రాల నుంచి వచ్చిన పరిశోధన స్కాలర్లు విద్యార్థులు గ్రీన్ టెక్నాలజీ వాడకంతో ముడిపడి ఉన్న పలు అంశాలతో కూడిన పరిశోధనాత్మక వ్యాసాలను ఆవిష్కరించారు.ముగింపు సందర్భంగా శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఎంబీఏ విభాగాధిపతి ప్రొఫెసర్ జయ కాత్యాయని మాట్లాడుతూ వృత్తాకార ఆర్థిక వ్యవస్థపై అవగాహన కల్పించడానికి ఈ సెమినార్ ఎంతగానో ఉపయోగపడిందని చెప్పారు.రాబోవు భవిష్యత్తు గ్రీన్ టెక్నాలజీ దేనని తెలిపారు

.గ్రీన్ టెక్నాలజీ పైన మరింత లోతుగా పరిశోధనలు జరగాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.సదస్సును ఎంతో విజయవంతంగా నిర్వహించిన దీన్ ఇన్చార్జ్ డాక్టర్ మాధవిని ఎం బి యు ఉపకులపతి డాక్టర్ కరుణాకరన్,రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు, అక్రిడిటేషన్ అండ్ ఫ్యాకల్టీ డీన్ డాక్టర్ శివ అభినందించారు.ఈ సదస్సు ద్వారా స్థిరమైన ఆర్థిక వ్యాపార ప్రాక్టీసులు,అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు, దీర్ఘకాలిక ఆర్థిక పర్యావరణానికి దారి చూపుతోందని పలువురు ఆశాభావం వ్యక్తంచేశారు.

# తిరుపతిలో ఘనంగా భారతీ తీర్థ స్వామి వజ్రోత్సవ జన్మదిన వేడుకలు

**తిరుపతి ముఖ్య కార్యనిర్వహణాధికారిగా జీ ఎల్ మనోహర్ నియామకం**

తిరుపతి, ఏప్రిల్ 3 మనం న్యూస్ :శ్రీశ్రీశ్రీ భారతి తీర్థ స్వామి వారి 75వ జన్మదిన సందర్భంగా వజ్రోత్సవ మహాసభలు, తిరుపతి శృంగేరి శంకర మఠంలో నిర్వహించారు. శ్రీ అన్నపూర్ణ సమేత కాశి విశ్వేశ్వర శారదాంబ గుడిలో విశేష పూజా కార్యక్రమాలు అలాగే రాముల వారి గుడి ఉత్తరమాడవీధిలోని శంకరమఠంలో శ్రీ ఆది శంకరాచార్యుల వారికి అభిషేకం, విశేష పూజలు నిర్వహించారు. సాయంత్రం లలిత సహస్రనామం, విష్ణు సహస్రనామం, సౌందర్య లహరి పారాయణ సుమారు 70 మంది ముత్తైదువులతో ఈ



పారాయణ జరిగింది.ప్రముఖ ప్రవచనకర్త శ్రీ కుప్ప విశ్వనాథ శాస్త్రి ఆధ్వర్యంలో వేద శాస్త్ర పండితుల సభలు నిర్వహించినారు. శ్రీ శాస్త్రి గురువారం ఆదిశంకరాచార్య గురు పరంపర గురించి శృంగేరి శంకరమఠ భారతి తీర్థ స్వామి, విధు శేఖర భారతి స్వామి వార్ల గురించి విశేషంగా ప్రవచనం అందించారు. శ్రీ భారతీయ తీర్థ స్వామి వారి కృపతో గంగ్రకోట లక్ష్మీ మనోహర్ ఈ తిరుపతి శంకర మఠం శాఖ ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలను స్వీకరించారు. ఈ కార్యక్రమం మొత్తం ధర్మాధికారి శ్రీ రాళ్లపల్లి రామమూర్తి గారి ఆధ్వర్యంలో జరిగింది. తిరుపతి శంకర మఠం మేనేజర్ నడింపల్లి కృష్ణ గారు, పూర్ణచంద్ర గారు , సురభి మురళి పాల్గొన్నారు.

### ఎస్వీ హై స్కూల్ లో అంతర్జాతీయ స్థాయి

# విద్యా ప్రమాణాలు - అదనపు ఈఓ సిహెచ్ వెంకయ్య చౌదరి

తిరుమల,ఏప్రిల్3,మనం న్యూస్: తిరుమల ఎస్వీ హై స్కూల్ లో అంతర్జాతీయ స్థాయి విద్యా ప్రమాణాలతో అత్యుత్తమ విద్యను అందిస్తున్నట్లు అదనపు ఈఓ సిహెచ్ వెంకయ్య చౌదరి పేర్కొన్నారు. శ్రీ వేంకటేశ్వర ఉన్నత పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా గురువారం సాయంత్రం తిరుమలలో టిటిడి అదనపు ఈఓ సిహెచ్.వెంకయ్య చౌదరి విద్యార్థులు మరియు అధ్యాపకులతో తన జ్ఞాపకాలను పంచుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అదనపు ఈవో మాట్లాడుతూ, చాలా కాలం తర్వాత ఇలాంటి కార్యక్రమానికి హాజరు కావడం తనకు చాలా సంతోషంగా ఉందని, ఇది తన పాఠశాల మరియు కళాశాల రోజులను గుర్తుకు తెచ్చిందని ఆయన అన్నారు.పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడం, వారి తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులపై ఆధారపడి ఉంటుందన్నారు. దేశానికి మంచి పౌరులను అందించడానికి చదువుతో పాటు, ఉన్నత విలువలను బోధించాలని





అధ్యాపకులకు సూచించారు. శ్రీవారి పాదాల చెంత టీటీడీ పాఠశాలలో చదువుకుంటున్న మీరందరూ ఎంతో అదృష్టవంతులు అని ఆయన చెప్పారు. పాఠశాల ప్రాంగణంలోని ఖాళీ స్థలాన్ని విద్యార్థులు తమలో నైపుణ్యం వెలికి తీసే వివిధ కళల్లో, క్రీడల కొరకు వినియోగించుకోవాలని ఆయన చెప్పారు. తరువాత అదనపు ఈఓ వివిధ పోటీ పరీక్షలు మరియు క్రీడలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు మరియు పతకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి శ్రీమతి విజయలక్ష్మి, అకడమిక్ ఇన్‌చార్జ్ శ్రీమతి రంగలక్ష్మి, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సురేంద్ర, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రియల్ ఎస్టేట్ ఆలయాలతో టీటీడీని అనుబంధం చెయ్యాలనుకోవడం అన్యాయం

**ప్రభుత్వ వైఖరి మారాలని సిఐటియు డిమాండ్**

తిరుపతి,ఏప్రిల్ 03,మనం న్యూస్:తమ వ్యాపార అవసరాల కొరకు రియల్ ఎస్టేట్ వెంచర్ల వద్ద ఆలయాలు నిర్మిస్తున్న వాటి బాధ్యత ను టీటీడీ తీసుకోవాలని భావించడం అన్యాయమని ఈ వైఖరిని రాష్ట్ర ప్రభుత్వం తక్షణం ఉపసంహరించుకోవాలని సిఐటియు తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు.బుధవారం నాడు అమరావతిలో జరిగిన టిటిడి సమీక్ష సమావేశంలో చెన్నై కేంద్రంగా పనిచేస్తున్న జి స్క్వేర్ అనే రియల్ ఎస్టేట్ సంస్థ తాను వెంచర్లు చేపట్టిన చోట టీటీడీ ఆలయాన్ని సొంత ఖర్చులతో నిర్మిస్తున్నందున దాని నిర్వహణ బాధ్యతను టీటీడీ తీసుకోవాలని రాష్ట్ర



ముఖ్యమంత్రి ఆదేశించడం అసమంజసమైందని, ఈ రకమైన ధోరణితో పోతే దేశంలో అనేక వివాదాలకు కేంద్రంగా టిటిడి మారుతుందని, వ్యాపార అవసరాల కోసం వ్యక్తులు చేసే ఆలయాల నిర్మాణానికి టీటీడీ బాధ్యత వహించాల్సిన అవసరం లేదని కందారపు మురళి పేర్కొన్నారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా కళ్యాణ మండపాలు నిర్మించి వాటి నిర్వహణ చేయలేక టీటీడీ చేతులెత్తేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. గతంలో ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభాపతి మరియు మాజీ మంత్రిగా పనిచేసిన కోడెల శివప్రసాద్ తన నియోజకవర్గంలో నిర్మించుకున్న కళ్యాణ మండపాన్ని టీటీడీ నిర్వహించలేక కేవలం నెలకు రూపాయి లీజుతో ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. కళ్యాణ మండపాల నిర్వహణే చేతగాని పరిస్థితుల్లో ఉన్నప్పుడు, దేశంలో పలుచోట్ల ఆలయాలు నిర్మిస్తున్నారని వాటి నిర్వహణ కూడా ఇబ్బందికరమైందని, ఇవే కాకుండా ప్రైవేట్ వ్యక్తులు, రియల్ ఎస్టేట్ సంస్థలు చేపట్టే ఆలయాలను కూడా టీటీడీ బాధ్యత తీసుకోవాలనుకోవడం సమంజసం కాదని, తక్షణం ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన జరపాలని కందారపు మురళి కోరారు.

# దళితులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఐ ఆధ్వర్యంలో రాస్తారోకో

బుచ్చినాయుడు కండ్రిగ,ఏప్రిల్ 03,మనం న్యూస్: మండలంలో ఇంటి ఇంటి పట్టాల కోసం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో 23 రోజులుగా నిరసన దీక్ష చేస్తున్న కన మనం బేడు రెవిన్యూ అధికారులు మొండివైకరి విడనాడి బడుగు బలహీన వర్గాల చెందిన వారికి రెవిన్యూ అధికారులు ఇంటి పట్టాలు పంపిణీ చేయాలని బుచ్చినాయుడు కండ్రిగ మెయిన్ రోడ్ లో రాస్తారోకో నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని కనమనంబేడు రెవెన్యూ లేక దాఖలలో ఉన్న సర్వే నెంబరు 252,253,254 ఉన్న భూమిని భూ బకాసూరులు స్వాధీన పరుచుకుంటే రెవిన్యూ అధికారులు




చోద్యం చూడడం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ఉన్న ప్రభుత్వ భూములను భూస్వాములు ఆక్రమించుకునే ధనికులకు ఒక న్యాయమా దళితులకు మరో న్యాయమారెవిన్యూ అధికారులు మొండి వైఖరి ఇప్పటికైనా విడిచిపెట్టి దళితులకు ఇంటి స్థలాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. నాలుగు నెలలుగా ఇంటి స్థలాలకు పోరాటం చేస్తుంటే జిల్లా రెవెన్యూ యంత్రాంగం, డివిజనల్ రెవెన్యూ యంత్రాగం చోద్యం చూడటం ప్రశ్నించారు. దళితుల ఇంటి స్థలాల పంపిణీ విషయమే జిల్లా కలెక్టర్ కు ఆర్డీవో లకు దృష్టికి తీసుకుపోయినప్పటికీ నిమ్మకు నిరేత్తినట్లు వ్యవహరించడం ఏమిటని ఆవేశం చెందారు. అధికారుల దళితుల పక్షాన నిర్లక్ష్యం వహించడం చాలా దారుణం అని అన్నారు ఇంటి పట్టాలు పంపిణీ చేయడం అన్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి అర్హులైన నిరుపేదలకు ఇంటి పట్టాలు పంపిణీ చేయాలి. లేకపోతే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ వారి ఆధ్వర్యంలో పోరాటం ఇంటి స్థలాలు పంపిణీ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఏరియా కార్యదర్శి ఏ చిన్ని రాజు

# వ్యాపారాభివృద్ధికి అధునాతన టెక్నాలజీ పద్ధతులపై అవగాహన సదస్సు..!

చంద్రగిరి, ఏప్రిల్ 2 మనం న్యూస్ : ఏ రంగంపేట మోహన్ బాబు విశ్వవిద్యాలయంలో కామర్స్ మరియు మేనేజ్మెంట్ విభాగం ఆధ్వర్యంలో సత్త్వ హెర్విక్, ఎస్ కే బి బిల్డర్స్ అండ్ డెవలపర్స్ సహకారంతో ఎమర్జింగ్ టెక్నాలజీ బిజినెస్ సస్టైనబుల్ ఇన్నోవేటివ్ బిజినెస్ ప్రాక్టీస్ అండ్ సోషియల్ వెల్ బీయింగ్( ఈ టి బి ఎస్ బి ఎస్ 2025). వ్యాపారభివృద్ధికి అధునాదన టెక్నాలజీ పద్ధతులపై ఏప్రిల్ 2,3 తేదీలలో రెండు రోజులు పాటు అవగాహన జాతీయ స్థాయిలో




నిర్వహిస్తున్నామని గురువారం డీన్ ఇంచార్జ్ మాధవి తెలిపారు.ఆర్థిక వేత అంతర్జాతీయ ద్రవ్యనిధి సలహాదారులు డాక్టర్ చరణ్ సింగ్ వ్యాపార అభివృద్ధి మరియు సేంద్రియ వ్యవసాయం స్థిరమైన జీవన శైలి ప్రాముఖ్యతను వివరించారు. గ్రీన్ టెక్నాలజీ నిపుణులు డాక్టర్ చంద్రనాథ్ భట్ల సాంకేతిక అభివృద్ధి పర్యావరణ పరిరక్షణ మరియు సామాజిక అవసరాల మధ్య సమతుల్యత గురించి చెప్పారు. దేబాశిష్ ఘోష్ వనరుల వినియోగం రీసైక్లింగ్ వ్యర్థాలు మరియు సహజ సిద్ధమైన ఉత్పత్తుల అభివృద్ధిపై వ్యర్థాల నియంత్రణపై దృష్టి సారించాలన్నారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఎంబీఏ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ కాత్యాయని భవిష్యత్తులో గ్రీన్ టెక్నాలజీ కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ డాక్టర్ కె. కరుణాకరన్, డాక్టర్ ఎ. శ్రీనివాసులు, డాక్టర్ శివ పాల్గొన్నారు.

# పుల్లయ్యగారిపల్లిలో ఘనంగా నదివీధి గంగమ్మ జాతర వేడుకలు

**30 ఏళ్ల తర్వాత పుల్లయ్య గారి పల్లెలో గంగ జాతర.**

**నదివీధి గంగమ్మకు పట్టు వస్త్రాలు సమర్పణ, ప్రత్యేక పూజలు నిర్వహించిన పులివర్తి వినీల్.**

**పులివర్తి వినీల్ కు స్వాగతం పలికిన గ్రామస్తులు, నాయకులు, కార్యకర్తలు.**





చంద్రగిరి: చంద్రగిరి మండల పరిధిలోని పుల్లయ్యగారిపల్లిలో గురువారం, అంగరంగ వైభవంగా నడివీధి గంగమ్మ జాతర ఘనంగా నిర్వహించారు. 1994వ సంవత్సరంలో పుల్లయ్యగారిపల్లి నడివేది గంగమ్మ జాతర నిర్వహించారు. తర్వాత 30 ఏళ్లగా జాతర నిర్వహించలేదు. మూడు దశాబ్దాల అనంతరం టిడిపి చంద్రగిరిలో విజయకేతనం ఎగరవేసిందని గ్రామస్తులందరూ కలిసి నడివీధి గంగమ్మ జాతరను వైభవంగా నిర్వహించారు. నడివీధి గంగమ్మ జాతరకు ఎమ్మెల్యే పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని తనయుడు వినీల్ కు ఘన స్వాగతం పలికిన నాయకులు, గ్రామస్థులు. జాతర వేడుకలను పురస్కరించుకుని గ్రామనడిబొడ్డున కొలువుదీరిన గంగమ్మ వారి విగ్రహాన్ని పసుపు కుంకుమలతో సుగంధభరిత పుష్పాలతో విశేషంగా అలంకరిం చారు. పులివర్తి వినీల్ నడివీధి గంగమ్మకు పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చంద్రగిరి మండలం పరిధిలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆరు ఆరోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో ఆనందంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు పులివర్తి వినీల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి కందారపు మురళి, టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి డాలర్ దివాకర్ రెడ్డి,వి సుబ్రహ్మణ్యం నాయుడు, బాలకృష్ణ, ఎస్ గౌస్ బాషా, సక్కూరి ధనుం జయ రెడ్డి, చిత్రకేశవుల నాయుడు, పి. గౌతమ్ , దుర్గ , రాజేంద్ర నాయుడు, బొబ్బ వంశీ, రమణ, ఆనంద నాయుడు గ్రామ పెద్దలు, పార్టీల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎల్లమ్మ ఆలయం వార్షికోత్సవం



మనం న్యూస్ సదం ఏప్రిల్ 3 :చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం సదుం మండల పరిధిలోని తాటిగుంట పాలెం పంచాయతీ పాపి రెడ్డి గారి పల్లెలో ఎల్లమ్మ ఆలయం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం సాయంత్రం గణపతి పూజ, పుణ్యాహవాచనం, నవగ్రహ శాంతి హెూమాలు నిర్వహించారు. కుంభారాధన జరిపించారు .అదేవిధంగా గురువారం ఉదయం గణపతి పూజ, అనంతరం అష్టోత్తర శత కలశాభిషేకం ,మూలమంత్రం హెూమం జరిపించారు. సాయంత్రం గ్రామ ఉత్సవం నిర్వహించి అమ్మవారిని పుష్ప పల్లకిలో ఊరేగించారు. ఈ సందర్భంగా వీర కాసే నృత్యం వీరభద్ర స్వామి వేషం పోతురాజు వేషాలు, అఘోర వేషాలతో అమ్మవారిని బాణ సంచ వేడుకల మధ్య గ్రామంలో ఊరేగింపు జరిపించారు.మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పూజలు చేసి మొకులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త డిఆర్ దామోదర్ కుటుంబ సభ్యులు, నీటి సంఘం సభ్యుడు వై రెడ్డి శేఖర్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తిరుపతి గంగమ్మకు మారు పొంగల్లు



మనం న్యూస్ సదుం ఏప్రిల్ 3: చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం సదుం బట్టువారిపల్లి సమీపంలో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ తిరుపతి గంగమ్మ ఆలయంలో నేడు శుక్రవారం అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం జరుగుతుందని కార్య నిర్వాహకులు తెలిపారు గురువారం మహిళలు అమ్మవారికి మారు పొంగల్లు పెట్టి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈకార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శివుని సేవలో నటి పూజా హెగ్డే.

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 03,మనం న్యూస్. సినీ నటి పూజా హెగ్డే గురువారం శ్రీకాళహస్తీశ్వరుని సేవలో పాల్గొన్నారు. ఆమె కుటుంబసభ్యులతో కలసి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ముంద ుగా ఆమె రాహుకేతు పూజలు నిర్వహించారు.



## విశ్రాంత ఉద్యోగులకు దేవుని చిత్ర పటాలు బహుకరణ.



శ్రీకాళహస్తి, ఏప్రిల్ 03,మనం న్యూస్. విశ్రాంత ఉద్యోగుల కు శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు దేవుని చిత్రపటాలను బహుకరించారు. పెన్షనర్స్ డే ను పురస్కరించుకుని శ్రీకాళహస్తి విశ్రాంతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రిటైర్డ్ అయి 15 ఏళ్లు పూర్తి చేసుకున్న విశ్రాంతి ఉద్యోగులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమం కు హాజరైన ఆయన వారికి చిత్రపటాలను బహుకరించారు.

## శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రమణ్య స్వామి దేవస్థాన ద్వితీయ వార్షికోత్సవం



రాయచోటి ఏప్రిల్ 3,మనం న్యూస్: శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రమణ్య స్వామి దేవస్థాన ద్వితీయ వార్షికోత్సవ సందర్భంగా అంగరంగా వైభవం గా జరిగిన అశ్వర్థ నారాయణ కళ్యాణ మహెూత్సవ కార్యక్రమ%శీ% నిర్వహించారు. ఆలయ అధ్యక్షులు బడిశెట్టి జయరాం ఆధ్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమానికి మడితాటి శ్రీనివాసులు రెడ్డి కల్యాణానికి మ%శీ%గళసూత్రం, అన్నదానం మరియు పట్టువస్త్రాలు సమర్పించారు. చింతం అభిషేక్ రెడ్డి గారు కళ్యాణ కార్యక్రమమ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బసిరెడ్డి గురుస్వామి, పొల్లూరు సురేష్ నాయుడు, సాంబ శివ రెడ్డి, ముత్తూట్ ఫింకార్ప్ మేనేజర్ హర్ష వర్ధన్, కొప్పుళ గంగిరెడ్డి, అరవ జనార్దన్ రెడ్డి, భార్గవ్ రాయల్ , సుమంత్ తదితరులు పాల్గొన్నారు.



మనం
Follow :
@Manamnews

# లాడ్జిలో తనిఖీ.



శ్రీకాళహస్తి, ఏప్రిల్ 03,మనం న్యూస్: శ్రీకాళహస్తి పట్టణంలోని నాలుగు మాడవీధులలో ఉన్న ఓ లాడ్జ్ లో వ్యభిచారం జరుగుతుందనే సమాచారం అందుకున్న పోలీసులు తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో నలుగురు మహిళలను, ఇద్దరు విటులను అదుపులోకి తీసుకున్నారు. సంబంధిత లాడ్జి యాజమాన్యం పై చట్టపైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ఈ నెల 6 న అన్నమయ్య జిల్లా సబ్ జూనియర్ షూటింగ్ బాల్ జట్టు ఎంపిక పోటీలు

మదనపల్లి, ఏప్రిల్ 3,మనం న్యూస్: మదనపల్లి నిమ్మనపల్లి బై పాస్ రోడ్డు లో గల ప్రైమ్ స్పోర్ట్స్ అరేనా లో ఈ నెల 6 వ తేదీ ఉదయం 9 గంటలకు సబ్ జూనియర్ షూటింగ్ బాల్ అన్నమయ్య జిల్లా బాల,బాలికల జట్లు ఎంపిక చేయనున్నట్లు షూటింగ్ బాల్ జిల్లా కార్యదర్శి గౌతమి తెలిపారు. ఎంపిక కు వచ్చు క్రీడాకారులు 01.04. 2008 తరువాత పుట్టిన వారు అయి ఉండాలి . ఎంపికకు వచ్చు క్రీడాకారులు ఆధార్ తప్పక తీసుకురావాలి అని వివరాలకు 6281881022 ను సంప్రదించాలని కోరారు

# కందుల దుర్గేష్ చేతుల మీదుగా సౌత్ ఇండియన్ ఐకానిక్ అవార్డ్స్ -2025 బ్రోచర్ ఆవిష్కరణ

విజయవాడ ఏప్రిల్ 3 : త్వరలో సౌత్ 9 మీడియా మరియు వినోద్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరగనున్న సౌత్ ఇండియన్ ఐకానిక్ అవార్డ్స్ -2025 బ్రోచర్ ను రాష్ట్ర పర్యాటక,సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ఆవిష్కరించారు. గురువారం వెలగపూడి సచివాలయం రెండో బ్లాక్ లోని మంత్రి కందుల దుర్గేష్ పేషీలో సౌత్ 9 మీడియా మరియు వినోద్ ఫౌండేషన్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. మేలో తమ ఆధ్వర్యంలో జరగనున్న సౌత్ ఇండియన్ ఐకానిక్ అవార్డ్స్ -2025 బ్రోచర్ ఆవిష్కరించవలసిందిగా మంత్రి దుర్గేష్ ను కోరగా వెంటనే స్పందించిన మంత్రి సంబంధిత మీడియా, ఫౌండేషన్




మరియు సంబంధిత కార్యక్రమం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సౌత్ 9 మీడియా సభ్యుల ప్రయత్నాన్ని మంత్రి అభినందించారు.

# కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తు కార్యాచరణపై సమాలోచనలు



కడప/విజయవాడ ఏప్రిల్. 3: వైఎస్సార్ జిల్లా డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి ఎన్. డి. విజయ జ్యోతి గురువారం రాష్ట్ర పార్టీ కార్యాలయం, విజయవాడలో పీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్. షర్మిలారెడ్డి ని మర్యాద పూర్వకంగా కలుసుకుని, పార్టీ పురోగతి, భవిష్యత్తు కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో సయ్యద్ సలాహుద్దీన్, పులివెందుల అసెంబ్లీ కోఆర్డినేటర్ ధ్రువ కుమార్ రెడ్డి, జమ్మలమడుగు అసెంబ్లీ కోఆర్డినేటర్ సింగం శివ మోహన్ రెడ్డి, పీసీసీ డెలిగేట్ డాక్టర్ అన్వర్, ఘౌస్ పీర్, ముబారక్, సిద్ధిక్ తదితరులు పాల్గొన్నారు. ఈ భేటీ నేపథ్యంలో పార్టీ బలోపేతానికి అవసరమైన వ్యూహాలను అమలు చేయడానికి నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు.

# ప్రజా సమస్యల పై మంత్రి వాసం శెట్టి కి వివరించిన జమల్ ఖాన్.



చింతూరు, ఏప్రిల్ 03 : ముంపు మండలాలు ఐన కూనవరం, ఎటపాక. వీఆర్ పురం ,చింతూరు లో అనేక మౌళిక సమస్యలపై గురువారం అమరావతి సచివాలయం లో ఉన్న కార్మిక,వైద్య,కర్మాగారాలు,బైలరు,భీమసేవల మంత్రి వర్యులు వాసం శెట్టి సుభాష్ కు సమస్యలను విన్నవించారు.ప్రధానంగా గిరిజన గ్రామాల్లో త్రాగునీటి సమస్య నెలకొందని,అలాగే గిరిజనుల రెండవ పంటగా ఆర్థిక వెసులుబాటు గా ఉన్న బీడీ ఆకు సేకరణకు అటవీ శాఖ నిర్లక్ష్యం,గ్రామాల్లో రోడ్డు సమస్యలు తీవ్రంగా ఉన్నాయని జామల్ ఖాన్ విన్నవించారు.మంత్రి సానుకూలంగా స్పందించి సమస్యల పై అధికారులతో చర్చించి తగు చర్యలు తీసుకుంటామన్నారు.. అనంతరం మంత్రి ఎండి ఫరూక్ ను పరామర్శించిన జమాల్ ఖాన్. న్యాయ శాఖ, మైనార్టీ సంక్షేమ మంత్రి ఎండి ఫరూక్ సతీమణి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందటంతో మంత్రిని గురువారం ప్రముఖ ఆయుర్వేద వైద్యులు ఎండి జమాల్ ఖాన్ కలిసి సానుభూతి తెలిపి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పి. సాల్మన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ నుండి ఖైదీ పరార్

**పోలీస్ అధికారుల నిర్లక్ష్య వైఖరికి ఇద్దరు కానిస్టేబుళు సస్పెన్షన్.....**

**ఇద్దరు ఐడి పోలీస్ కానిస్టేబుల్ సస్పెన్షన్**

**పై అధికారుల పర్యవేక్షణ లోపం**




స్టేషన్ సెంట్రీ విధులపై నిర్లక్ష్య వైఖరి..

రేణిగుంట: ఏప్రిల్ 3, మనం న్యూస్ ప్రతినిధి: బెంగళూరుకు చెందిన పేరు మోసిన దొంగ పోలీసుల కళ్ళుగప్పి స్టేషన్ నుండి పరారైన ఉదంత%శీ% రేణిగుంటలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది... పోలీస్ స్టేషన్లో భద్రత వైఫల్యం కారణం కాగా పై అధికారుల నిర్లక్ష ధోరణి మరో కారణం గా ఇద్దరు ఐడి పోలీస్ కానిస్టేబుల్ లైన సూర్యనారాయణ, సోమ శేఖర్ లు సస్పెన్షన్ కు కారణమయ్యింది...

**పోలీస్ స్టేషన్లో భద్రత వైఫల్యం..**

పేరు మోసిన దొంగ ఎల్లప్పను చాకచక్యంగా పట్టుకున్న రేణిగుంట ఐడి కానిస్టేబుల్ సూర్య నారాయణ, సోమశేఖర్ పనితనానికి నిదర్శనం. అయితే స్టేషన్లో ఖైదీని జైళ్లు లో ఉంచకుండా పోలీసుల విశ్రాంతి గదిలో ఖైదీ ఎల్లప్పను ఉంచడం ఎంతవరకు సబబు. ఖైదీకి గొలుసులతో కూడిన బేడీలు వేశారు. అయితే ఆ బేడీలకు కీ పనిచేయదు. ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించిన స్టేషన్ ఆఫీసర్ దీనికి పూర్తి బాధ్యత వహించాల్సి ఉంది. అధికారుల కేమో అవార్డులు రివార్డులు, కష్టపడి చాకచక్యంగా ఎంతో నైపుణ్యంతో ఖైదీని పట్టుకున్న కానిస్టేబుల్ లకు సస్పెన్షన్ ఇది ఎంతవరకు సబబని స్థానికులు చర్చించుకుంటున్నారు.

రాత్రిళ్ళు వజ్రాభరణాల దుకాణాలు ఏటీఎంలను కొల్లగొట్టి దొంగలు కోట్ల విలువైన నగదు బంగారాన్ని కొట్టేసిన ఘటనలు రోజు ఏదో ఒక రాష్ట్రంలో చూస్తూనే ఉన్నాం. కానీ ఈసారి కొందరు దొంగలు తమ చోళకల వైవిధ్యం ప్రదర్శించారు. బంగారం కొట్టేసి దానిని నగదుగా ఒకవేళ నగదును కొట్టేస్తే నేరుగా వాడుకునే వెసులుబాటు దొంగలకు ఉంది. కానీ చోరీ చేసిన దానిని వెంటనే నగదుగా వాడుకునే అవకాశం లేకపోయినా సరే కొందరు దొంగలు జుట్టుపై కన్నేశారు! జుట్టుపై అంటే వ్యక్తుల తలపై ఉండే జుట్టుపై కాదు.

**కోటి రూ. జుట్టు చోరీ...**

అప్పటికే మొక్కు రూపంలోనూ మరేదైనా కారణంగానో తల నీలాలను కత్తిరించగా వాటిని సేకరించిన ఓ వ్యాపారి తన గిడ్డంగిలో భద్రపరచగా దానిని ఎల్లప్ప మరియు అతని స్నేహితులు చోరీ చేసి ఎత్తుకుపోయారు. కిలోల కొద్ది జుట్టును చోర శ్రికామణులు కొట్టేసిన ఘటన కర్ణాటకలోని బెంగళూరులో ఈ ఘటన చోటుచేసుకుంది. వీటి విలువ దాదాపు 90 లక్షల నుంచి కోటి రూపాయలు విలువైన జుట్టును కొట్టేసిన వార్త తెలిసి ఆ గౌడ యజమాని ఫిర్యాదు మేరకు బెంగుళూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ తంతు వ్యవహారం ఫిబ్రవరి 28న చోటు చేసుకోగా తాజాగా వెలుగులోకి వచ్చింది. కొందరు వ్యక్తులు వాహనంలో వచ్చి జుట్టును ఎత్తుకెళ్లిన దృశ్యాలు సీసీ ఫుటేజీలో రికార్డు అయ్యాయి.. అందులో ప్రధాన నిందితుడుగా ఎల్లయ్య ను పోలీసులు గుర్తించి అరెస్టు చేశారు. కర్ణాటక పోలీసులు రికవరీ నిమిత్తం వెళుతూ ఉంటే అనంతపురం వద్ద ఎల్లయ్య తప్పించుకొని రైలు ఎక్కి పారిపోయాడు. నిందితుడు ఎల్లయ్య రేణిగుంట రైల్వే స్టేషన్ నుండి సమీప బంధువుకు ఫోన్ చేసి ఫోన్ పే లో నగదు పంపమని అడగడం జరిగింది. ఎల్లయ్య బంధువులు కర్ణాటక పోలీసులకు ఈ విషయమై సమాచారం అందించారు సమాచారం అందించారు. కర్ణాటక పోలీసులు. వెను వెంటనే రేణిగుంట అర్బన్ పోలీసులకు నిందితుడి ఫోటోతో పాటు లొకేషన్ షేర్ చేయడం జరిగింది. రేణిగుంట ఐడి పోలీసులు మార్చి 31వ తేదీన రాత్రి 8 గంటలకు ఎల్లయ్యను అదుపులో తీసుకున్నారు. ముద్దాయిని కర్ణాటక పోలీసులకు అప్పగించాలని రేణిగుంట అర్బన్ పోలీస్ స్టేషన్ లోని పోలీస్ విశ్రాంతి గదిలో ముద్దాయి ఎల్లప్పను నిర్బంధించారు. అతనికి బేడీలు వేశారే కానీ, అందుకు లాక్ పనిచేయకపోవడం కారణం కాగా, పోలీస్ సెంట్రీ తన విధులను సక్రమంగా నిర్వహించకపోగా ఐపిఎల్ క్రికెట్ మోజులో మొబైల్ ఫోన్ వీక్షణలో ఆయన ఉన్నారు. దీంతో ఎల్లప్ప చాకచక్యంగా స్టేషన్ నుండి 12 గంటల ప్రాంతంలో తప్పించుకొని పారిపోవడం జరిగింది. విషయాన్ని ఇన్స్పెక్టర్ శరత్ చంద్ర ఎస్పీతో చెప్పగా ఎస్పీ ఇద్దరి కానిస్టేబుల్ మీద రిపోర్టు పెట్టమన్నారు. దీనికి బాధ్యతగా కానిస్టేబుల్ లకు సస్పెన్షన్, కాగా పై అధికారులకేమో అవార్డులు రివార్డులతో సన్మాన సత్కారాలు. ఇది ఎంతవరకు న్యాయమని పలువురు మేధావులు చర్చించుకుంటున్నారు.

# 7వ తేదీన ఎస్పీడీసీఎల్ ఆఫీస్ వద్ద ఆందోళన

**11 రోజుల నుంచి నిరాహార దీక్ష చేస్తున్న పట్టించుకోని యాజమాన్యం**



విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై గత 11 రోజులుగా తిరుపతి ఎస్పీడీసీఎల్ కార్యాలయం వద్ద కార్మికులు ఎర్రటీ ఎండలో రిలే నిరాహార దీక్ష లు చేస్తున్నా యాజమాన్యం పట్టీ పట్టనట్టు వ్యవహరిస్తుంది.

తప్పితే న్యాయమైన సమస్యలను పరిష్కరించే పరిస్థితి కనబడడం లేదని సిఐటియు తిరుపతి జిల్లా కార్యదర్శి జయచంద్ర అన్నారు .కార్మికులు చేస్తున్నటువంటి రిలే నిరాహార దీక్షల కు మద్దతు తెలుపుతూ ఈనెల 7 వ తారీఖు (సోమవారం) నాడు జరగబోయే మహాధర్నా పోస్టర్లు ఆవిష్కరణ చేశారు. దశాబ్దాలు కాలంగా ఎస్పీడీసీఎల్ ఆఫీసు నమ్ముకుని పనిచేస్తున్న వారిని రెగ్యులరైజేషన్ చేయకుండా కనీసం తెలంగాణ తరహాలో జీతాలను అమలు చేయడం లేదు . సబ్ స్టేషన్లలో పనిచేస్తూ ప్రాణాలు సైతం పోతున్న యాజమాన్యం పట్టించుకునే పరిస్థితి లేదు. సమస్యలు పరిష్కరించకపోతే ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి కాంట్రాక్ట్ కార్మిక వర్గాన్ని ఏకం చేసి రోడ్లమీదకి రావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి డా. సాయి లక్ష్మి గారు, సిఐటియు శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ లక్ష్మీ గారు ,సుజాత గారు పాల్గొని మద్దతు ప్రకటించడం జరిగింది. విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై ఏడో తారీకు జరుగుతున్నటువంటి మహా ధర్నాకు ప్రజాసంఘాల నుంచి తాము కూడా మద్దతు ప్రకటించి ఆందోళనకు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునివ్వడం జరిగింది. ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శివ ప్రసాద్ రెడ్డి , ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కుమార్ మాట్లాడుతుప్రమోషన్లు వచ్చినా జీతాలు పెంచే పరిస్థితి లేకుండా కేవలం ఎస్పీడీసీఎల్ పరిధిలో ఉన్నటువంటి సమస్యను పరిష్కరించే విధంగా ఈ యాజమాన్యం లేదు. జీతాలు పెంచకుండా తీవ్రమైనటువంటి ఇబ్బందులకు గురవుతున్నారు. ఎన్నికల ముందు ప్రభుత్వం కాంటాక్ట్ వర్కర్స్ అందరిని పర్మినెంట్ చేస్తామని చెప్పడం జరిగింది అధికారంలోకి వచ్చిన తర్వాత మాట తప్పినారు. జీవో నెంబర్ రెండును సవరించి అందరూ కాంటాక్ట్ వర్కర్స్ కు మినిమం టైం స్కేల్ వర్తింపజేయాలని డిమాండ్ చేయడం జరిగింది.ఈ సమావేశంలో శ్రీకాళహస్తి కార్యదర్శి రవి , మురళి, హరి, హుస్సేన్ పీర్, ఆత్మకూరు కార్యదర్శి విజయరామిరెడ్డి, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, అలీ , తదితరులు పాల్గొన్నారు.

# 70ఏళ్ల పైబడ్డ వారికి పి. ఎమ్. జె. ఏ. వై. వయో వందన కార్డు ద్వారా

**5లక్షల ఆరోగ్య భరోసా.జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ లోకవర్ధన్**

రాయచోటి., ఏప్రిల్ 3,మనం న్యూస్: 70సంవత్సరాల పైబడిన వయో వృద్ధులకు ఆదాయ పరిమితితో సంభందం లేకుండా సంవత్సరానికి రూ 5లక్షల వరకు ఆరోగ్య భరోసా ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన వయో వందన కార్డు ద్వారా అందించడం జరుగుచున్నదని అన్నమయ్య జిల్లా డాక్టర్ ఎన్. టి. ఆర్ వైద్య సేవా ట్రస్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ లోకవర్ధన్ తెలిపారు. అందరికి ఆరోగ్యం అనే లక్ష్య సాధన కోసం 2017సంవత్సరము జాతీయ ఆరోగ్య విధానము సిపారసు మేరకు భారత ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన పథకం ప్రారంభించడం జరిగింది. పి. ఎమ్. జే. ఏ. వై అనే పథకం ప్రపంచంలోనే అతి పెద్ద ఆరోగ్య భరోసా పథకం ఒక్కో కుటుంబానికి(దారిద్య రేకకు దిగువన ఉన్న )సంవత్సరానికి 5లక్షల రూ వరకు భీమా ఇవ్వడం జరిగింది.ఈ నేపథ్యంలో మన అన్నమయ్య జిల్లా లో 110298నూతన ఆయుష్మాన్ భారత్ పి. ఎమ్. జే. ఏ. వై లబ్దిదారులను గుర్తించడం జరిగింది. ఇప్పుడు పై పథకాన్ని కేంద్ర ప్రభుత్వం 70సంవత్సరాల పైబడిన వయో వృద్ధులు అందరికి ఆదాయ పరిమితి తో సంభందం లేకుండా వారు సంవత్సరాలనికి రూ 5లక్షల వరకు ఆరోగ్య సేవలు భారత దేశం లో అన్ని ప్రభుత్వ అస్పత్రులు, కార్పొరేట్ అస్పత్రులు, గుర్తింపు పొందిన ఆస్పత్రులలో ఉచితంగా డాక్టర్ ఎన్. టి. ఆర్. వైద్య



సేవా ట్రస్ట్ లో పొందుచున్నట్లు గానే పొందవచ్చు. శ్రీయుత గౌరవ జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు ఇప్పటికే ఏ. ఎన్. ఎమ్ లు వారి, వారి పరిధిలో ఉన్న 70సంవత్సరాల సీనియర్ సిటిజన్స్ ను గుర్తించి వారిని ఎన్రోల్మెంట్ చేసి ఈ. కే. వై. సి చేసి పి. ఎమ్. జే. ఏ. వై. వయో వందన కార్డ్స్ డౌన్లోడ్ చేయిస్తున్నారని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రజల ఆరోగ్యం కొరకు పెద్ద పీట వేస్తున్నారని ప్రజలు వారి సచివాలయం ప రిధిలోని ఏ. ఎన్. ఎమ్ ను సంప్రదించి వయో వందన కార్డ్స్ పొంది సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ లోకవర్ధన్ కోరారు.

# ముక్కా రూపానంద రెడ్డి వినతులపై సానుకూలంగా స్పందించిన గడ్కరీ





**కడప - రేణిగుంట హైవే నిర్మాణ పనులపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసిన ముక్కా రూపానంద రెడ్డి దగ్గుబాటి పురంధేశ్వరీ సాయి లోకేష్ ముక్కా విశాల్ రెడ్డి**

రైల్వేకోడూరు ఏప్రిల్ ~: ముక్కా రూపానంద రెడ్డి వినతులపై సానుకూలంగా స్పందించిన గడ్కరీ తక్షణమే రూ. 85 కోట్లు నిధులు మంజూరుమే నెలలో టెండర్లకు ఆహ్వానం 6 లేన్ల రహదారి నిర్మాణ సాధ్యాసాధ్యాలపై పరిశీలనకడప - రేణిగుంటలి హైవే నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయించేందుకు రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జ్ %డ% కడప అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ ఛైర్మన్ ముక్కా రూపానందరెడ్డి నడుం బిగించారు . ఈ మేరకు కేంద్ర రోడ్లు, రవాణా, రహదారుల శాఖ మంత్రివర్యులు నితిన్బిగడ్కరీని , బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరీ , అన్నమయ్య జిల్లా బీజేపీ అధ్యక్షుడు సాయి లోకేష్ గారితో కలిసి మర్యాద పూర్వకంగా కలిసారు. గత 5 ఏళ్లుగా నత్తనడకన నడుస్తున్న కడప - రేణిగుంట నేషనల్ హైవే నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని కోరారు.ముక్కా రూపానంద రెడ్డి గారి అభ్యర్థనపై సానుకూలంగా స్పందించిన గడ్కరీ. అప్పటికప్పుడు రూ. 85 కోట్లు నిధులు మంజూరు చేశారు.లి ఈ మేరకు మే తొలి వారంలో టెండర్లు వేస్తామని తెలిపారు. అలాగే కడప - రేణిగుంట హైవేను 6 లేన్ల రహదారిగా నిర్మించాలన్న ముక్కా రూపానంద రెడ్డి వినతికి గడ్కరీ సానుకూలంగా స్పందించారు. హైవేను 6 లేన్ల రహదారిగా అభివృద్ధి చేయడానికి సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. హైవే నిర్మాణ పనులను శరవేగంగా పూర్తి చేసి వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. కడప - రేణిగుంట హైవే నిర్మాణ పనులపై సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి గడ్కరీ కి ముక్కా రూపానంద రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.